సిద్దిపేట | బుధవారం | 05-11-2025 | సంపుటి: 3 | సంచిక: 158 | పేజీలు: 8 | వెల:రూ.2/- https:yaadharthavaadhi.in ఎడిటర్: బింగి సత్తయ్య
CIRCULATED IN HYDERABAD, SIDDIPET, SANGAREDDY, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMBAD, MAHBOOBNAGAR, KARNOOL, VIJAYAWADA, GUNTUR, RAJAMUNDRY, VIZAG

# చెల్లిని గెంటేసిన నీచుడు కెటిఆర్



బీఆర్ఎస్-బీజేపీది 'ఫెవికాల్' బంధం కాదని నిరూపించాలి

- 11లోగా కేసీఆర్, హరీష్ రావును అరెస్ట్ చేయాలి
- జూబ్లీహిల్స్‌లో30 వేల మెజార్టీతో నవీన్ గెలుపు ఖాయం
- ఉప ఎన్నిక తర్వాత జూబ్లీహిల్స్‌లో పేదలకు 4 వేల ఇండ్లు
- బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో సీఎం ఫైర్
- రహమత్‌నగర్‌లో సీఎం రేవంత్ రోడ్‌షో



..వివరాలు 3లో

## ట్రంప్ సుంకాలపై న్యాయవిచారణ



- సుప్రీంలో సవాల్ చేసిన వ్యాపారులు
- నేడు విచారణ జరుగుతున్నట్లు వార్తలు

2

## మనజీవన విధానంలో వ్యవసాయం భాగం



- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

3

## జాబ్ క్యాలెండర్ హామీతో మోసం



- ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు
- నిరుద్యోగులను నిండా ముంచారు
- జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత

5

## బీహార్‌లోనూ ఉచిత పథకాలు



- సంక్రాంతి కానుకగా మహిళల ఖాతాల్లో 30వేలు జమ
- మద్దతు ధరలకు అదనంగా 300,400 చెల్లింపులు
- సొంతూరికి 70 కి.మీ దూరంలోనే ఉద్యోగుల బదిలీలు
- మీడియా సమావేశంలో ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్

2

## ఒక్క చాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం దివాళా

కార్లు, బుల్డోజర్ మధ్యే జూబ్లీహిల్స్ యుద్ధం

కాంగ్రెస్ గెలిస్తే ఎవరికి రక్షణ ▪ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



4

## ఏపీ, యూకే మధ్య వాణిజ్య సంబంధాలు



5

బ్రిటన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామితో భేటి అయ్యారు.. లండన్ లోని భారత కార్యాలయా నికి వెళ్లిన వెళ్లిన సిఎం ఏకంగా రెండు గంటల పాటు విక్రమ్ తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ కింగ్ డమ్ మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం, విద్యా సహకారం, ఆవిష్కరణలు, ప్రవాస భారతీయులతో మమేకమై రాష్ట్రానికి మేలు జరిగేలా చూడ్డం తదితర అంశాల ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.

### లండన్ పర్యటనలో సీఎం చంద్రబాబు

భారత హైకమిషనర్‌తో ప్రత్యేక భేటీ

విద్యా, వాణిజ్య అంశాలపై సుదీర్ఘ చర్చ

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ




3

ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఈసీ

న్యూఢిల్లీ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇప్పటికే బీహార్‌లో తీవ్ర నిరసనలు చెలరేగాయి. ఇప్పుడు బెంగాల్లో మమతా బెనర్జీ స్వయంగా నిరసన ర్యాలీ చేపట్టారు.

## ఏపీ అభివృద్ధికి కేంద్రంగా భోగాపురం



5

- పారిశ్రామిక అభివృద్ధికి అతి కీలకం
- వచ్చే నెలలోనే ట్రయల్ రన్ నిర్వహిస్తాం
- కేంద్రపౌరవిమానయాన మంత్రి రామ్మోహన్

## రాజకీయ యాత్ర చేయడానికే జగన్ పరామర్శలు

అప్పుడప్పుడు వచ్చి రాజకీయాలు చేయడమేనా

తుపాన్ సందర్భంగా ప్రభుత్వం ఎంత శ్రమించిందో తెలుసుకో

జగన్ యాత్రలపై మండిపడ్డ లోకేశ్, మాజీమంత్రి దేవినేని

అమరావతి, యదార్థవాది విలేకరి, నవంబర్ 4 : మొంథా తుపాన్ కారణంగా రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులను రైతు పరామర్శ యాత్ర పేరుతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రాజకీయం చేయడాన్ని మంత్రి నారా లోకేశ్ తప్పు పట్టారు. జగన్ పరామర్శ యాత్రపైమంత్రి నారా లోకేశ్ తన శైలిలో వ్యంగ్య బాణాలు సంధించారు. అప్పుడప్పుడు

5





బీహార్‌లో ముగిసిన తొలిదశ ప్రచారం

18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో 6న తొలి విడత పోలింగ్

..వివరాలు 3లో

అధికారులు కోర్ట్ డ్యూటీ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు న్యాయవ్యవస్థతో సమన్వయం అవసరమని అన్నారు. ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరిస్తే మాత్రమే బాధితులకు త్వరగా న్యాయం అందుతుందని అన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించి, రాజీపడదగిన కేసులను గుర్తించి, ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా కృషి చేయాలని,చిన్న చిన్న వివాదాలపై కోర్టుల చుట్టూ తిరగడం కన్నా పరస్పర అవగాహనతో రాజీ పడటం సమాజానికి మేలు చేస్తుందని, అట్టి కేసులను పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు పోలీస్ అధికారులు ప్రజలకు



అవగాహన కల్పించాలని తెలిపారు. అంతేకాక, క్రిమినల్ కేసుల్లో నిందితులపై తగిన ఆధారాలతో త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుని కన్విక్షన్ రేటును పెంచాలని, కేసుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైతే ఉన్నతాధికారుల సలహాలు తీసుకుని ముందుకు సాగాలని, బాధితులకు న్యాయం చేకూర్చడమే మన ప్రధాన లక్ష్యమని, కేసుల పరిష్కారంలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, జర్జ్, మహేష్, రాజా శేఖర్ రెడ్డి, జిల్లా స్టేషన్ హౌస్ అధికారులు, కోర్ట్ డ్యూటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పెడోడికి నాణ్యమైన ఉచిత బియ్యం అందాలి

**తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు**

మెదక్, యదార్థవాది విలేకరి, నవంబర్ 4

మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యురాలు భూక్యా జ్యోతి, ఇతర సభ్యులునర్సాపూర్ పట్టణంలో సరసమైన ధరల దుకాణం పరిశీలన అనంతరం, నర్సాపూర్ పట్టణంలోని ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ రెడ్డిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో మధ్యన భోజనంలో నాణ్యత సరిగా లేదని నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి సంజాయిషీ ఇవ్వాలని డి,ఈ,ఓ ను ఆదేశించారు. భద్రత, నాణ్యత, ప్రారంభ నిల్వలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను వారు పరిశీలించారు. ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ వద్ద, రేషన్ డీలర్లకు న్యాయం జరిగేలా చూసుకోవడానికి రేషన్ బియ్యాన్ని బ్యాగుల లెక్కింపు ఆధారంగా కాకుండా ఖచ్చితమైన బరువు ఆధారంగా పంపిణీ చేయాలని ఆయన నొక్కి చెప్పారు. ప్రతి పేదోడి కడుపు నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేస్తుందని దాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సరఫరా చేసే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వివరించారు. ప్రతి పేదోడికి రేషన్ బియ్యం



అందాలి బియ్యం నాణ్యత బియ్యం సరఫరా రేషన్ కార్డుల వివరాలు తెలుసుకున్నారు.ప్రతి రేషన్ షాప్ లో వస్తువుల నిల్వ, పంపిణీ నమోదు పద్ధతులు, కార్డుదారులకు సరైన విధంగా సరుకులు అందిస్తున్నారా అన్న అంశాలను పరిశీలించారు. ఎమ్ ఎల్ ఎస్ పాయింట్లు లో రేషన్ బియ్యం, డీలర్ల ప్రవర్తన, లబ్ధిదారులకు పంపిణీ చట్టబద్ధత అంశాల్లో తనిఖీలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం, అభివృద్ధి సేవలు, నాణ్యత ప్రమాణాలు, పరిశీలించారు .ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం, విద్యా వసతులు, పిల్లల హాజరు, ఏర్పాటు, నిర్వహణను తనిఖీ చేసి ప్రత్యక్షంగా అధికారులకు సూచనలు చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా నడిపించాలి, లబ్ధిదారులకు పూర్తిగా వర్తింపజేయాలన్నారు.పిల్లలకు మధ్యాహ్న భోజన క్రమంగా, నాణ్యతతో అందించాలి.జిల్లా అధికారులతో పాటు సంబంధిత శాఖల సమన్వయం ఉండేలా సూచనలు ఇచ్చారు. ఫుడ్ కమిషన్ చైర్మన్,సభ్యుల వెంట డి ఈ ఓ రాధకిషన్, బి డబ్ల్యు ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, యదార్థవాది విలేకరి, నవంబర్ 4 : ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాత్సకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే దయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు. యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని.. ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని.. గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు. అనంతరం యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడారు ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డీసీపీ వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేసిన వారిపై, ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు.

**నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగేశ్వరరావు.**

సూర్యాపేట, యదార్థవాది విలేకరి, నవంబర్ 4 : నాగారం సర్కిల్ పరిధిలో అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి స్టేషన్ల పరిధిలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాగారం సర్కిల్ పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తున్నారని నిత్యం తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రత రక్షణలో రాత్రి, పగలు, ఎండ, వానలో, క్లిష్ట సమయాల్లో పని చేస్తున్నామని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. కుటుంబాలను వదిలి ప్రాణాలు లెక్కచేయక ప్రజల రక్షణలో అనుక్షణం పోలీసులు పని చేస్తున్నారు, అనారోగ్యంగా ఉన్నప్పటికీ భార్యాపిల్లలకు దూరంగా ఉండి బారివర్ష సూచన నేపథ్యంలో గత కొద్దిరోజులుగా రాత్రి, పగలు అర్వపల్లి మండల పరిధిలో ప్రజల భద్రతలో విధులు నిర్వర్తించి అలసిపోయి కొద్దిపాటి విరామం తీసుకునే సమయములో దురుద్దేశ్య పూర్వకంగా అర్వపల్లి పోలీసు స్టేషన్ గేట్ల నుండే వీడియో చిత్రీకరించుకుంటూ వచ్చి కొద్దిపాటి విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సైను ఉద్దేశ్యపూర్వకంగా వీడియో తీసి అతని ఆత్మాభిమానం దెబ్బతినేలా, పోలీసు శాఖను అగౌరవరుస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారని ఇది సరి కాదు అని సి ఐ తెలిపారు. వీడియో చిత్రీకరించిన వారిపై సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై ప్రోత్సహించిన వారిపై అర్వపల్లి స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని, ఇలాంటి వాటిని ఎవరైనా ప్రోత్సహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసులపై, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు ప్రచారం చేయవద్దు అని ఈ



సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతలో పోలీసు కార్యాలయాలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని బాధితులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఏ సమయంలోనైనా నేరుగా వారి సమస్యలపై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదులు చేయవచ్చు ఎస్సై స్పందించకపోతే సి ఐ, ఆపై అధికారులకు ఫిర్యాదు చేసి పోలీసు సేవలు సద్వినియోగం చేసుకోవాలి. ఎవరైనా వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా పోలీస్ కార్యాలయాల్లోకి వచ్చి పోలీసు శాఖకు భంగం కలిగేలా సమస్యలు సృష్టించవద్దు, కార్యకలాపాలకు పాల్పడవద్దు అని కోరారు. అలాగే ఏదైనా సమాచారాన్ని ప్రచారం చేయదలచిన, వార్తను ప్రచురితం, ప్రసారం చేయదలచిన అలాంటి దానిపై ముందస్తుగా పై అధికారులకు తెలియజేయాలని, నిజానిజాలు వివరణ తీసుకోవచ్చని తెలిపారు.



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది విలేకరి, నవంబర్ 4 : జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఆ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ డెస్క్ లు, సర్టిఫికెట్ల పరిశీలనను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ జే జే థెరిసా తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

రాజన్న సిరిసిల్ల యదార్థవాది విలేకరి నవంబర్ 4 : నేరనియంత్రణ, న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. మంగళవారం ఈ సంవత్సరం (జనవరి నుండి అక్టోబర్) కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 71 కేసుల్లో తీర్పులు వెలువడగా వాటిలో 82 మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు, పోలీసులు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి



న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నాం. క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష తప్పదు. అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలని అన్నారు.జిల్లాలో మహిళలపై నేరాలు,మద్యం, గంజాయి,దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ, తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టం పాటించేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ రైస్ డెలివరీ లో అగ్రస్థానంలో నిలిచిన పెద్దపల్లి

**సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష**



పెద్దపల్లి, యదార్థవాది విలేకరి, నవంబర్ 4 : 2024-25 ఖరీఫ్ సీజన్ సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2024-25 ఖరీఫ్ పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ పై అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల యాజమాన్యం తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సీజన్ సంబంధించి 99.5 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సీఎంఆర్ డెలివరి లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన మిల్లర్లకు, అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లాలోని 11 రైస్ మిల్లుల పరిధిలో మరో 29 ఏసికే రైస్ సరఫరా పెండింగ్ ఉందని, పెండింగ్ రైస్ డెలివరీ కూడా గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. రబీకి సంబంధించి రైస్ డెలివరీ కూడా గడువు లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కేటాయింపు కు బ్యాంకు గ్యారంటీ అందించడం తప్పనిసరిగా ఉందని కలెక్టర్ తెలిపారు. మిల్లర్లందరు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్ అసభ్య ప్రవర్తన

హైదరాబాద్, యదార్థవాది విలేకరి, నవంబర్ 4: నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

# ప్రభాస్ పై కన్నేసిన రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక ఈ ఇయర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఆడియన్స్ ను అలరిస్తోంది. ఈ ఇయర్ ఇప్పటికే ఆమె నుంచి నాలుగు సినిమాలు రిలీజయ్యాయి. వాటిలో రెండు సినిమాలు హిట్టవగా మరో రెండు సినిమాలు ఫ్లాపయ్యాయి. ఇప్పుడు నవంబర్ 7న ది గర్ల్ ఫ్రెండ్ తో రష్మిక ప్రేక్షకుల ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రమోషన్స్ లో రష్మిక యాక్టివ్ గా పాల్గొంటుంది. సరికొత్త లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ మూవీలో రష్మిక కు జోడీగా దీక్షిత్ శెట్టి నటించగా, ది గర్ల్ ఫ్రెండ్ గురించి అందరూ చాలా గొప్పగా చెప్తున్నారు. ఇప్పటికే సౌత్, నార్త్ లోని పలువురు స్టార్ హీరోలతో నటించారు రష్మిక. తెలుగులో అల్లు అర్జున్, మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, నాని లాంటి స్టార్లతో నటించిన రష్మిక, బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్, రణబీర్ కపూర్, విక్కీ కౌశల్, సిద్ధార్థ్ మల్హోత్రా, ఆయుష్మాన్ ఖురానా లాంటి హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు అలాంటి రష్మిక ఇప్పుడు ఇండియన్ స్టార్ హీరోపై కన్నేశారు. ది గర్ల్ ఫ్రెండ్ ప్రమోషన్స్ లో భాగంగా రష్మిక చాట్ సెషన్ ను నిర్వహించగా, అందులో రష్మికకు ఓ ప్రశ్న ఎదురైంది. మీరు ప్రభాస్ తో కలిసి నటిస్తారా? అదే జరిగితే మీ కాంబో హైప్ దెబ్బకు నా శవం థియేటర్లో ఉంటుంది, దాన్ని కలెక్ట్ చేసుకోండని ఓ నెటిజన్ ట్వీట్ చేయగా, దానికి రష్మిక రియాక్ట్ అవుతూ సమాధానమిచ్చారు. ప్రభాస్ తో కలిసి యాక్ట్ చేయడం తనక్కూడా ఇష్టమేనని, ప్రభాస్ ఈ మెసేజ్ లు చూస్తారని ఆశిస్తున్నా.. తామిద్దరూ కలిసి ఫ్యూచర్ లో నటిస్తే తన కెరీర్లోనే ఆ సినిమా చాలా స్పెషల్ గా నిలుస్తుందని రష్మిక రిప్లై ఇచ్చారు. రష్మిక చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ చేయనున్న స్పిరిట్ మూవీ కోసం మేకర్స్ రష్మికను సంప్రదించారని వార్తలొచ్చాయి. కానీ తర్వాత ఆ ఛాన్స్ యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రిని వరించింది. మరి రష్మికకు ప్రభాస్ తో కలిసి నటించే ఛాన్స్ ఎప్పుడొస్తుందో చూడాలి.








# రాజాసాబ్

## సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# మరో ఆసక్తికర పోరుకు భారత జట్టు సిద్ధం!

**నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ..**

**గోల్డ్ కోస్ట్ వేదికగా నాలుగో టీ20 మ్యాచ్**

**కుల్దీప్, సంజూకు ఉద్వాసన పలికే అవకాశం**

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్.. అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా మూడు మార్పులు చేయడం జట్టుకు కలిసొచ్చింది. కాంబినేషన్ సెట్ అయ్యిందని మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో నాలుగో టీ20లో ఎలాంటి మార్పులు చేయకుండా భారత్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్‌కు నిరాశే ఎదురుకానుంది.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా టీమిండియా ప్రయోగాలు చేస్తోంది.

హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు.గాయంతో తొలి మూడు టీ20లకు దూరంగా ఉన్న నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులోకి వస్తే తుది జట్టులో చోటు దక్కనుంది. అతని కోసం శివమ్ దూబేను పక్కన పెట్టవచ్చు. ఈ ఒక్కటి మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా గిల్, సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా ఆడించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతుంది. ఈ క్రమంలోనే అతనికి నాలుగో టీ20 కీలకంగా మారింది.

**ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా



# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నద సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, **BINGI SATHAIAH** YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM
TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519